

కొండెక్కిన కోడిధర..గుడ్లు మాత్రం చవక..

3 లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 15 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## అక్రమంగా భారీ వాహనాల్లో ఇసుక తరలింపు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తే పట్టుకుని కేసులు జరిమానాలు విధిస్తున్న అధికారులు. అయినా అర్ధరాత్రిలో గుట్టు చప్పుడు కాకుండా భారీ వాహనాల్లో ఇసుక అక్రమంగా తరలిస్తున్న అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. పగటివేళ గోదావరి నదీ నుండి ట్రాక్టర్లలో ఇసుకను సమీప ప్రాంతాలకు చేరవేస్తు డంపులుగా ఏర్పాటుచేసుకుని రాత్రివేళ భారీ వాహనాల్లో సుదూర ప్రాంతాలకు ఇసుకను చేరవేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని గొర్రెపల్లి గ్రామ శివారులో అడవిని ఆనుకుని ఉన్న గోదావరి నది నుండి ఇసుకను తవ్వుతూ భారీ వాహనంలో ఇసుకను తరలిస్తున్న అటవీ శాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంతో అనేక అనుమానాలకు తావిస్తుంది. ఇలా విధి నిర్వహణలో బాధ్యాతాయుతంగా ఉండాల్సిన అధికారులు ఇసుక అక్రమ రవాణాపై తమ దృష్టికి రాలేదంటూ పొంతనలేని సమాధానం చెబుతూ తప్పించుకోవడం విశేషం. ఇలా రాత్రివేళ ఇసుక అక్రమంగా రవాణా చేసే వ్యక్తులకు అధికారులు మామూళ్లకు లోబడి వత్తాసు పలుకుతున్నారని అరోపణలు ఉన్నాయి. భారీ వాహనాల్లో రాత్రివేళలో ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై దృష్టి సారించి అడ్డుకోవాల్సిన అవసరం అధికారులపై ఎంతైనా ఉంది.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్



✻ హుజురాబాద్ ఎంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డి

ప్రజాపక్షం / హుజురాబాద్ : నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితోనే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ దళితులకు అన్ని విధాలుగా ఆదుకున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ప్రవేశపెట్టడం ద్వారానే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కొట్లాడి తెలంగాణ రాష్ట్రం తెచ్చారని అన్నారు. అంబేద్కర్ పై అభిమానంతోనే హైదరాబాద్ నడిబొడ్డున 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేసిఆర్ ప్రభుత్వం దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్రంలో లక్ష 30 కుటుంబాలకు దళిత బంధు పథకం అందించారని అన్నారు. రానున్న రోజుల్లో దళితులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మంత్రి సితక్కను కలిసిన మున్సిపల్‌చైర్మన్ గండ్రత్ ఈశ్వర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు నివాసానికి విచ్చేయటం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పలువురు నాయకులు,కౌన్సిలర్లతో కలిసి మంత్రి సితక్కని మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్నూ,జిల్లా తాజా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,ఎంపిపి రామేశ్వర్ రెడ్డి,తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ,బంగల్ పేట్ ఆలయ చైర్మన్ కొడుకుల గంగాధర్,పలువురు ప్రజాప్రతినిధులు,ఉన్నారు.

## బిజెపికి అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదు.....




2 లో

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి అనూహ్య స్పందన...



వివరాలు 02 లో...

## చలివేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్



2 లో

## 85 వేల నగదు స్వాధీనం



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలం ఘన్ పూర్ చెక్ పోస్టు వద ఆదివారం 85 వేల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు బోథ్ ఎస్ఐ బి.రాము తెలిపారు. ఘన్ పూర్ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా తీసుకువెళుతున్న నగదు రూపాయలు 85 వేల ను స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్‌టి బృందానికి అప్పగించడం జరిగిందని తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం పద్మజ ప్లంబింగ్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసి చలివేంద్రం ప్రయాణీకుల దాహం తీరుస్తుందని ఈ సందర్బంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన తాడేప్ లింగన్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, చుక్క గంగారెడ్డి, జంగ శ్రీనివాస్, నగునూరి నామగౌడ్, వెంకన్న, పొనకంటి కైలాసం, నక్క శంకర్, రహ్మత్‌ఖాన్, కుంట మహేష్, నగునూరి రాజశేఖర్, చల్ల నరేష్, మాదాసు రాజేంధర్, గొడిసేల నవీన్, కేలేటి రాకేష్, కేతి రంజిత్, జంగ నీరజ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ నాటు సారా

**ప్రజాపక్షం/బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామంలో ఆదివారం సబ్ ఇన్స్‌ఫెక్టార్ బుగ్గారం శ్రీధర్‌రెడ్డి పలు ప్రాంతాల్లో తనిఖీ చేయగా పల్లపు వెంకటవాణి మహిళ దగ్గర నుండి 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. దాదాపు రెండు వందల లీటర్ల గుడుంబా పానకాన్ని దోహదం చేయడం జరిగింది. అదేవిధంగా గుడుంబా తయారుచేసిన విక్రయించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**ప్రజాపక్షం/శంకరపట్నం :** అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలోని మద్యం దుకాణం నుంచి తీసుకెళ్తున్న కన్నాపూర్ గ్రామానికి చెందిన పోలు శ్రీకాంత్ అనే వ్యక్తి బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడని పోలీస్ విచారణలో తేలిందన్నారు. మద్యానికి సంబంధించ ఎలాంటి పత్రాలు లేకపోవడంతో శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసారు. మద్యం విలువ సుమారు రూ.14 వేలు ఉంటుందని తెలిపారు. అక్రమ మద్యం విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బిజెపికి అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదు.....




**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల డివిజన్‌లో సి ప్రభాకర్ భవన్‌లో ఆదివారం సిపిఐ, సిపిఐయం, సిపిఐయంఎల్ భారత్ బచావో పార్టీల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వెన్న సురేష్, తిరుపతినాయక్ చింత భూమేశ్వర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర నాయకులు అబ్బాస్ బాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జెయు చలపతిరావు, సిపిఐ జిల్లా ల నాయకులు సుతారి రాములు, ఎండీ ముక్కురం, సిపిఎం నేత లెల్లల బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భారతదేశంలో జరుగుతన్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను ఓడించాలని అన్నారు భారత రాజ్యాంగాన్ని ప్రజావ్యతిరేకంగా మార్చుటకు బిజుపి కుట్రల పందుతుందని రెచ్చగొట్టే ప్రయత్నం చేసి ప్రజలకు శాంతి లేకుండా చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఇండియా కూటమిలోని అభ్యర్థులను గెలిపించాలని సదస్సులో పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివసాయిరెడ్డి, సమీర్, సిపిఐ నాయకులు ఎం రాధా, మునుగోరి హనుమంతు, ఎండీ ఉస్మాన్, కిరణ్, దేవదాస్, వంశీకృష్ణ, అందె రామయ్య, కుంచం రమేష్, సామల గంగాధర్, రామిల్ల రాంబాబు, భూమయ్య, దయానంద్, రైతులు, విద్యార్థులు, కార్మికులు పాల్గొన్నారు.

## కారు లారీ ఢీ...



ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు..

**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పరిధిలోని ఎకిన్‌పూర్ కెనాల్ మూల మలుపు వద్ద కారు లారీ ఢీ.. కారులో ప్రయానికులకి గాయాలు కాగా గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఇదూ మూలమలుపు పైన శనివారం రోజున రెండు ప్రమాదాలు జరిగాయి. ప్రతిరోజు ఒకటి నుంచి రెండు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు వరి ధాన్యం రోడ్డుపైన ఎండపోయడంతో ప్రమాదాలకు మరింత ఎక్కువ కారణమవుతుంది, పోలీసు శాఖ ఎప్పటికప్పుడు రైతులకు రోడ్లపైన వరిధాన్యం పోయకూడదని చెప్పినా కానీ వారు పెడచెవిన పెట్టడంతో ప్రమాదాలకు మరింత కారణంగా మారుతున్నాయి. మూల మలుపు వద్ద ఎలాంటి హెచ్చరికల బోర్డులు లేకపోవడం వలన మరింత ప్రమాదాలకు కారణమవుతున్నాయని ప్రయాణీకులు వాపోయారు. ఇలాంటి ప్రమాదాలు కాకుండా ఈ మూలమలుపుకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రయాణీకులు డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు కానీ ఇప్పటివరకు పట్టించుకోలేదని వెంటనే ఈ సమస్య పైన స్పందించి మూలమలుపు రోడ్డును వెడల్పు చేయిలని డిమాండ్ చేస్తున్నారు

## వడ్డీ వ్యాపారుస్తులపై దాడి...

### బంగారం నగదు సీజ్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** అధిక వడ్డీలకు వ్యాపారాలు చేస్తు పేదలపై పెత్తనం చెలాయిస్తున్న వడ్డీ వ్యాపారస్తుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి పోలీసుల దాడులతో అతలాకుతలమవుతున్న వడ్డీ వ్యాపారస్తులపై కొరడా గుల్పిస్తున్న పోలీసులు. జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీంధర్ కుమార్ ఉత్తర్వులతో మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం అనుమతులు లైసెన్సులు లేకుండా పాన్ బ్రోకర్స్ పేరుతో ప్రజల వద్ద నుండి బంగారం తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలకు వ్యాపారం చేస్తున్నారని సమాచారంతో పట్టణానికి చెందిన కట్కం బ్రదర్స్ ఫైనాన్స్, , వారి ఇండ్లపై పోలీసులు సోదాలు నిర్వహించారు. కిలోన్నర బంగారంతో పాటు 7 లక్షల నగదు, 13 ప్రాంసరీ రిసిప్ట్ బుక్‌లను స్వాధీనపరుచుకున్నట్లు మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహిస్తున్న కట్కం ప్రకాష్ రమేష్, శివ, కార్తీక్ లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాకా కుటుంబానికి రాజకీయంగా బుద్ధి చెప్పాలి

### పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పులను గెలిపించుకోవాలి




**ప్రజాపక్షం/మంథని :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లిపార్లమెంట్ సభ్యుడిగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో పెద్దపల్లి పార్లమెంట్ గా ఏర్పడిందని, ఆనాటి నుంచి ఒకే కుటుంబానికి చెందిన వాళ్లే పరిపాలించడం జరుగుతుందన్నారు. గతంలో గడ్డం వెంకటస్వామి, ఆ తర్వాత గడ్డం వివేక్ ఎంపీలుగా పరిపాలించారని, పెద్దపల్లి ప్రాంతం ప్రాతినిధ్యం వహించి కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో ఇక్కడ దళితులకు, బహుజనులకు ఎలాంటి ప్రయోజనమైన పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు మెరుపర్చలేదన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడ్డా పట్టించుకోలేదన్నారు. గత 30ఏండ్లలో ఆ కుటుంబం చేయలేని ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు ప్రస్తుత కాకా వారసుడు గడ్డం వంశీ కృష్ణ తీసుకువస్తాడా అని వారు ప్రశ్నించారు. ఈ ప్రాంతంపై పూర్తిస్థాయిలో అవగాహన లేని వంశీ ఎంపీగా ఈ ప్రాంతంలోని దళితులకు ఏం న్యాయం చేస్తాడని వారు అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమ సమయం నుంచి ఉద్యమకారుడిగా, కేసీఆర్‌కు కుడిభుజంలా పని చేసిన కొప్పుల ఈశ్వర్ గెలుపుతోనే పెద్దపల్లి పార్లమెంట్‌లో మార్పు వస్తుందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి అనేక అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు, సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంపై పట్టు అవగాహన ఉన్న కొప్పుల ఈశ్వర్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థులగా ఇద్దరు మాల సామాజికవర్గానికి చెందిన వారు పోటీలో ఉండగా కొంతమంది మాల సోదరులు గడ్డం వంశీకి మద్దతుతెలుపడం వారి అవివేకానికి నిదర్శమని అన్నారు. ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరి రాజకీయ అనుభవం ఎంత అనేది బేరీజు వేసుకుని వారికి మద్దతు తెలుపాలని వారు అన్నారు. కొప్పుల ఈశ్వర్‌నుబారీ మెజార్టీతో గెలిపించి కాకా కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ దళిత నాయకుడు బూడిద రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, దళిత నాయకులు వేల్పుల గట్టయ్య, ముత్యాల లింగయ్య, గువ్వల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి అనూహ్య స్పందన...



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం సాయి శ్రీనివాస ఆసుపత్రిలో ఆయుర్వేద శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు, కొమిరెడ్డి కరంచంద్, ఆయుర్వేద శిభిరాన్ని ప్రారంభించారు. సుమారు 5 లక్షల విలువచేసే ఆయుర్వేద మందులను రోగులకు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుండి రోగులు భారీగా తరలివచ్చి చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస హాస్పిటల్, వైద్యులు డాక్టర్ బెజ్జారం శ్రీనివాస్, డాక్టర్ అవుట్ల లక్ష్మణ్, న్యాయవాది ఆసీప్, ఎల్లాల జలపతిరెడ్డి, తుమ్మనపెల్లి రాంప్రసాద్, సురేష్ లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## జీనెక్స్ సీడ్స్ క్షేత్ర ప్రదర్శన



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో ఆదివారం జీనెక్స్ సీడ్స్ కంపెని ఆధ్వర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు భారీగా హాజరై మంచి మేలైన సన్నరకంగా పేర్కొన్నారు. చిట్టి పొట్టి సన్నరకం విత్తనం అధిక దిగుబడులతో పాటు రోగాలను తట్టుకుంటుందని కంపేనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపేని ప్రతినిధులు టిఎస్ఎం రాజశేఖర్, ఫీల్డ్ స్టాఫ్ శివ, కరుణాకర్, డిస్ట్రిబ్యూటర్ శ్రీ సత్యనారాయణ ఫర్టిలైజర్స్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## కటకం నరేందర్‌కు మహానంది జాతీయ పురస్కారం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన జానపద గీత రచయిత, ప్రభుత్వ తెలుగు భాషా పండితులు కటకం నరేందర్‌కు మహానంది జాతీయ పురస్కారం లభించింది. సామాజిక గీతాలు, జానపద గీత రచయితగా కళారంగానికి నరేందర్ చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సంస్థ ఆదివారం హైదరాబాద్‌లో అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పురస్కారం పొందిన నరేందర్‌ను ఉపాధ్యాయులు, సాహితివేత్తలు అభినందించారు.

## బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదు.




**ప్రజాపక్షం/హుజురాబాద్ :** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగె నైతిక అర్హత లేదని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్‌లో బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన నిరసన దీక్షలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గంలో ఉండకుండా పక్క నియోజకవర్గంలోకి వెళ్లి సినిమా డైలాగ్‌లు చెబుతున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల మీదు విమర్శలు చేస్తూతిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. కౌశిక్‌రెడ్డి తన స్థాయి తెలుసుకుని మాట్లాడాలని అన్నారు.

# బంగారు ముక్కు పుడక బహుకరణ..



ప్రజాపక్షం/కుంటాల : మండల ప్రజల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ దేవికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.గురుస్వామి జక్కని గజేందర్,అర్చకులు నగేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతలతో అభిషేకాలు,పుష్పలంకరణ,పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. నిర్మల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీజీబీ బ్యాంకు మేనేజర్ పి.గంగారాం నాలుగు గ్రాముల ముక్కు పుడకను అమ్మవారికి బహుకరించడం జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.తాటి శివ కుమార్,కడార్ల హరిప్రసాద్,చిప్ప సంజీవ్,సక్రపు చిన్నన్న,జుట్టు సుధాకర్ తదితరులు ఉన్నారు.

# వీరాంజనేయ స్వామ ఆలయ కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/కడెం : గుర్రపు గుండు వీరాంజనేయ ఆలయ కమిటీని లింగాపూర్ హనుమాన్ ఆలయం వద్ద ఆదివారం రోజున ఎన్నకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బజగోని రంజిత్ గౌడ్,కోశాధికారిగా బొమ్మిడి రమేష్,ప్రధాన కార్యదర్శిగా కొలిపాక రవిలను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల లచ్చన్న,గోస్కుల మల్లేష్,పొరపాటి రాజేశ్వర్ రెడ్డి,ముస్కు రాజేందర్ రెడ్డి,మాదాసు రాజేందర్ ముసుకు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# సత్యనారాయణకు సన్మానం

ప్రజాపక్షం/ సుల్తానాబాద్ : హైదరాబాదులో జరిగిన తెలంగాణ టెన్నిస్ అసోసియేషన్ ఎలక్షన్లో సుల్తానాబాద్ కు చెందిన సత్యనారాయణ పెద్దపెల్లి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనందుకు గాను జనరల్ సెక్రెటరీ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపే శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపి పలువురు ఉన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..



ప్రజాపక్షం/సిరిసిల్లా : రాజన్నసిరిసిల్లా జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో యూకేజి నుండి ఒకటో తరగతి వెళ్తున్న సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పల్లెరాజురెడ్డి అధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థి జీవితంలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ చాల విలువైనదని ఈ విద్యను ముగించుకుని మొదటి తరగతిలో అడుగీడుతున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు నృత్యంచేస్తూ చూపరులను కనువిందు కలిగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిధర్‌రెడ్డికి మహానంది పురస్కారం..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వంగ గిరిధర్‌రెడి చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌కు 48 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు.ఆయనకు ఆదివారం హైదరాబాద్‌లోని తెలుగువెలుగు సాహితివేధిక త్యాగరాయ గాన మహాసభ వద్ద ఉగాదినామ సంవత్సర అనంతరం జాతీయ ఆవార్డులను ప్రధానం చేయగా అందులో రాజన్నసిరిసిల్లా జిల్లాకు చెందిన ఎల్లారెడ్డిపేట వాస్తవ్యులు వంగగిరిధర్ రెడ్డికి మహానంది పురస్కరం అందుకున్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రహాసన్,తెలంగాణ సమాచారశాఖ సంయుక్త సంచాలకులు వెంకటరమణ,దైవజ్ఞశర్మ చేతులమీదుగా ప్రశంశ పత్రంలో పాటుగా మహానంది ఆవార్డు అందుకుని అందరి మన్నలు పొందారు.అంతేకాకుండా ఎల్లారెడ్డిపేటలో రెండు మార్లు, రక్తదానం చేయగా చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ డిప్యూటి ఐకమిషనర్ చేతులమీదుగా హెల్త్‌కార్డును తీసుకున్నారు. కార్యక్రమంలో సాహితివేధిక చైర్మెన్ పాలోజు రాజ్‌కుమార్, అప్పినపల్లి భాస్కరచారి, పుర్ణచంద్ర, జాతీయ కన్వీనర్ మొహన్‌రావ్, రంగిశెట్టి రమేష్ ఉండగా గిరిధర్‌రెడ్డి అందరి ప్రశంశలు పొందారు.

# కొండెక్కిన కోడిధర..గుడ్లు మాత్రం చవక..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలో కోడికూర ధరలు మూడు వందల వరకు అమాంతం పెరిగాయి. ఒక్కసారిగా ధరలు పెరగడంతో మాంసం ప్రియులు అవాక్కవుతున్నారు. కొంతమంది గుడ్లు ఒకటి కేవలం ఐదు రూపాయలకే దొరకడంతో వాటితో సరిపెట్టుకుంటున్నారు. సమ్మర్‌లో ధరలు పెరడడం షరామామూలే అంటున్నారు. కోడికూర కొనేబదులు అదే రేటుతో కూరగాయలు కొంటే వారం సరిపుచ్చుకోవచ్చునని అంటున్నారు. దమ్మంటే నన్ను కొనుర్రి అని కోడి తొడకొడుతుంది. మార్చిరానేలేదు ఇంత పిరం ఎందుకవుతున్నాయి అని చికెన్ మార్కెట్ యజమానులను అడిగేతే వేసవికాలం పెరగడం సహజమే నని చెబుతున్నారు. కోళ్లు తొందరగా జీవిఇడుస్తయని అందుకని డిమాండ్ పెరిగింది. సప్లయ్ తగ్గిందని పేర్కొంటున్నారు. తోలు తీస్తే 320 వరకు అమ్ముడం పట్ల దానికి బదులుగా మంచి పోషకాలను ఇచ్చే చేపలు తినడం మంచిదని మరికొంతమంది అంటుండం సమంజసంగా మారింది.

# అంబేద్కర్‌కు ఘన నివాళి



హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి ఆదివారం కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్‌వో పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నతానియల్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ నాగార్జున, డీఆర్డీవో శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కరీంనగర్ అర్బర్, కరీంనగర్ రూరల్ కొత్తపల్లి తహసీల్దార్లు రమేష్, నవీన్ కుమార్, రాజేశ్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మ ణ్‌రావు తదితరులున్నారు.

# సుల్తానాబాద్‌లో మహాభారతం ప్రవచనములు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : డిస్టిక్ 107 ఏ రీజియన్ 2 వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీ బ్రహ్మచారి అక్షయ చైతన్య చే (మహాభారతం) ప్రవచనములు ఏడు రోజులు రాజ మాత గుడి, స్వప్న కాలనీ, సుల్తానాబాద్ లో చెప్పించడం జరుగుతుంది. ఆదివారం అల్లంకి లింగమూర్తి రీజనల్ చైర్మన్, బాదం వాణి రీజన్ సెక్రెటరీ, యాంసాని రమాదేవి జోనల్ చైర్పర్సన్, జైషెట్టి సుమ క్లబ్ అధ్యక్షురాలు, కొమురవెల్లి అరుణ కార్యదర్శి , ఇతర సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నివాళులర్పించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అనురాగ్ జయంతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్ కుమార్, డీపీఓ వీర బుచ్చయ్య, డీవైఎస్ఓ రాందాస్, సిరిసిల్ల తహసీల్దార్ షరీఫ్ మొహినొద్దీన్, మున్సిపల్ కమిషనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పోగోట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : పోగోట్టుకున్న సెల్‌ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అప్పగిస్తామని ఈజ్‌గాం ఎస్ఐ రామన్ కుమార్ తెలిపారు. ఈజ్‌గాంకు చెందిన ఉత్తం సర్కార్, కాగజ్‌నగర్‌కు చెందిన ఇమ్రాన్ అనే ఇద్దరు సెల్‌ఫోన్లు పొగోట్టుకుని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోయిన మొబైల్ ఫోన్లు సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టి స్వాధీనం చేసుకుని యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా వారి ఫోన్లు పొగొట్టుకున్నా దొంగతనానికి గురైనా ఫోన్ల వివరాలను సిఈఐఆర్‌లో నమోదు చేయాలని తెలిపారు. దాని ద్వారా ఫోన్లు పొందే అవకాశం ఉందని తెలిపారు.

# శివలింగ ప్రతిష్టాపన..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శివలింగ ప్రతిష్టపన కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి టీం గూడ విజయ్‌రెడ్డి ,సుడిద రాజెందర్,రాజునాయక్ కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అమ్మ శ్రీకాంత్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (పిటిజి బాలురు) లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 56 మందికి పరీక్ష ప్యాడ్‌లను అంధజేశారు. అమ్మ శ్రీకాంత్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు మాట్లాడుతూ, విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అలాగే తమ ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసుకుని భవిష్యత్‌లో మంచి స్థానాలలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జుగతిరావు, కుమారస్వామి పాల్గొన్నారు.

# బెంగాలి నూతన సంవత్సర వేడుకల్లో ఎంఎల్ఏ



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : బెంగాలీ నూతన సంవత్సర వేడుకలను ఆదివారం కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం గ్రామంలో ఘనంగా నిర్వహించుకోగా ఈ ఉత్సవాలకు సిర్పూర్ శాసనసభ్యుడు పాల్వాయి హరీష్‌బాబు పాల్గొన్నారు. మనోరంజన్ మండల్ నివాసంలో ఏర్పాటు చేసిన బెంగాలీల నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే పాల్గోని బెంగాలీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో అషుతోష్ మండల్, గోవింద్ మండల్, కమల్ సర్కార్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు...



ప్రజాపక్షం/మల్యాల : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి మల్యాల మండలంలోని బ్లాక్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్‌కు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జయంతి కమిటీ చైర్మన్ మేక లక్ష్మ ణ్, సినియర్ నాయకులు కేఎల్ గౌతమ్ కృష్ణారావు, బెజ్జంకి నరేష్, మాదిగ సీనియర్ నాయకులు మల్యాల ఈశ్వర్, మునురి లక్ష్మ ణ్, శంకర్ మాదిగ పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలు



## ఇచ్చోడలో...

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా వైభవంగా జరుపుకున్నారు. ఇచ్చోడ, సిరిచెల్మ, అడెగామ (కే), తదితర గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నేటి యువత అంబేద్కర్ అడుగు జాడల్లో పయనించాలనీ వక్తలు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో దళిత, విద్యార్థి, ఉపాధ్యాయ, కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

## బోథ్‌లో...



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం బోథ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనం గురించి వివరించారు. ఆయన రాజ్యాంగం వల్లనే తాను ఈ రోజు ఎమ్మెల్యే గా ఉన్నానని అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమందరం కలిసి నడవాలని అన్నారు. ఎన్నికల కోడ్ ను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నియమ నిబందనలను అనుసరించి ర్యాలీ సభా సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. సమావేశం తరువాత కార్యక్రమానికి హాజరైన అతిథులకు బోథ్ చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజానికానికి బోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా కౌఠ(బి), సొనాల, ధన్నూర్, పొచ్చెర, కన్గుట్ట, గ్రామాల్లో కూడా అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంది ప్రవీణ్, ఏఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఎంపిపి తుల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు నల్ల చిన్నయ్య, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ధర్మపురిలో...

అణగారిన వర్గం దళితుల అభ్యున్నతికి అనునిత్యం పోరాడిన మహానీయులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. డా. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మహానీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రధాన రూపశిల్పి అయిన డా. అంబేద్కర్ స్పూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఆయన కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే దళిత వర్గానికి చెందిన తాను ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్‌గా అయ్యానని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలని సూచించారు. ధర్మపురిలో అంబేద్కర్ భవనం, స్టడీ సర్కిల్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని అడ్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలుముల లక్ష్మ ణ్, సీనియర్ నాయకులు పారపెల్లి రాజమల్లయ్య, పురపాలక సంఘం చైర్‌పర్సన్ సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జెడ్పిటిసిలు అరుణ, బాధినేని రాజేందర్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్. దినేష్, ఉపాధ్యాక్షులు వేముల రాజేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగలక్ష్మి , నాయకులు జక్కు రవీందర్, సుముఖ్, సుధాకర్, మొగిలి, ప్రసాద్, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో...



భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు గుండంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ప్రజాప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ భూపెల్లి దేవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ , అంబేద్కర్ సంఘాల నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సారంగాపూర్‌లో...

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపిపి కోలా జెమున శ్రీనివాస్, ఎస్ఐ తిరుపతి, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూదూరి శోభన్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహానీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేసిన మహోన్నత వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రాజయ్య, మండల అధ్యక్షులు మాలెపు సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల నరేష్, శతరాసి లక్ష్మి రాజం, నాయకులు నర్సయ్య, లక్ష్మ ణ్, చిరంజీవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ రూరల్‌లో...



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా,సామాజిక సంస్కర్తగా అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## అంబేద్కర్ నివాళులర్పించిన కలెక్టర్ అశిష్ సంగ్వాన్

రాజ్యాంగకర్త డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డీ.వో రత్న కళ్యాణి,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్.డీ.వో రత్న కళ్యాణి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

## యైటింక్లయిన్ కాలనీలో...



స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆదివారం సింగరేణి రామగుండం 2వ డివిజన్ యాజమాన్యం అధ్వర్యంలో రాజ్యాంగ కర్త, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సింగరేణి కార్పొరేట్ యాజమాన్యం ఆదేశాల మేరకు డివిజన్ యాజమాన్యం ఈ వేడుకలను నిర్వహించింది. డివిజన్ యాజమాన్యం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ ముఖ్య అతిదిగా హాజరై బాబా సాహెబ్ డా: బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పంచశీల జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ ముందుగా కంపనీ ఉద్యోగులకు, నాయకులకు పుర ప్రముఖులకు బారత రత్న బాబా సాహెబ్ డా: బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.సమసమాజ స్థాపనకు కృషి చేసి, సమాజంలో అసమానతలు తొలగిపోవాలని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్య క్రమంలో జనరల్ మేనేజర్ రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు, అఫిషియెటింగ్ ఎస్ఓ టు జిఎం బచ్చ రవీందర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు ఎస్. మధుసూదన్, డిజిఎం పర్సనెల్ అండ్ అధికార ప్రతినిధి మరియు ఎస్సీ లైసనింగ్ అధికారి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో...



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ లక్ష్మ ణ్‌కుమార్ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మ ణ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశాయ సాధన కోసం పాటుపడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి , బండ శంకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత మ్యాన మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆధ్వర్యంలో

రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జగిత్యాల తహాసీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళ హక్కుల కోసం అంబేద్కర్ ఆనాడే పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాట ఫలితమే నేడు ఫలాలు అనుభవిస్తున్నామని తెలిపారు. ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో జగిత్యాల ఆర్డీవో మధుసూధన్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్, ఎస్సీ కార్పోరేషన్ ఏ డీ కుందారపు లక్ష్మి నారాయణ, డిపివో దేవరాజు, జిల్లా అధికారులు బోనగిరి నరేష ఆర్డీవో సాయిబాబా, తెలంగాణ సీనియర సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, బోగ శశిధర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, వారణాసి మల్లవ్వ, కుల సంఘా ప్రతినిధులు, కాంగ్రెస్, బీజెపి, బారాసా నాయకులు అధికారులు, ఉద్యోగులు, తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, మన్సూర్ అలీ, ధర రమేష్, బాబు, బొల్లి శేఖర్, గిరిధర్ అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు.

## అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో...



భావితరాలకు అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయుడని ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగాజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని ప్రపంచానికి చాటిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వుడు ఇన్స్‌ఫెక్టార్ వేణు, ఆర్ఎస్ఐలు కృష్ణ, మనీష్, వినోద్‌రెడ్డి, ప్రణీత్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## కోరుట్లలో...

కోరుట్ల నియోజకవర్గంలోని మాదాపూర్, పైడిమడుగు, కల్లూర్, వేంపేట్, ముత్యంపేట్, అయిలాపూర్, మేడిపల్లి గ్రామాలలో కోరుట్ల మెట్‌పల్లి పట్టణాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో కోరుట్ల ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవే సమాజంలో సమానత్వం రావాలి అంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రజలంతా అంబేద్కర్ ఆశయాల అడుగుజాడల్లో నడవాలని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో...



కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహనికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అంబేద్కర్ జయంతి వేడుకల్లో విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష రచించి ప్రతి ఒక్కరు సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్‌రెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయిం, కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మి నారాయణ, బలిజ పద్మరాజారెడ్డి, గంధం గంగాధర్, నాయకులు పేట భాస్కర్, పసుల కృష్ణ ప్రసాద్, బలిజ రాజారెడ్డి, ఎంబేరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, చెట్లపల్లి రంజిత్, చిట్యాల అశోక్, తెడ్డు విజయ్, కండ్లె నరేష్, గొల్లపల్లి ఎల్లయ్య, చిట్యాల సందీప్, ధనని లక్ష్మ ణ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మెట్‌పల్లిలో...

మెట్‌పల్లిలోని అంబేద్కర్ పార్కులో బాబసాహెబ్ అంబేద్కర్ వేడుకలను మెట్‌పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్‌ఏ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందరన్నారు.